Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 93 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 02 అక్టోబర్ 2025










## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం



ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

దిల్లీ: రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999, తర్వాత 35 సీట్లకు రూ.4000 మూడు నెలలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తామన్నారు.పురందేశ్వరి మాట్లాడుతూ తిరుపతికి విమాన సర్వీసును ప్రారంభించుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ ఈ విమాన సర్వీసులను నడపనుంది. దీని ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాసులకు ఆకాశయానం ద్వారా ఆధ్యాత్మిక యాత్ర దగ్గరకానుంది. రెండో తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. మంగళ, గురు, శనివారాల్లో అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ దీన్ని నడపనుంది.బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శం: రామ్మోహన్ నాయుడుదివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రామ్మోహన్‌నాయుడు నివాళులర్పించారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో బాలయోగి చిత్రపటం వద్ద ఆయన అంజలి ఘటించారు. బాలయోగి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమని చెప్పారు. కోనసీమ గడ్డ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ స్పీకర్‌గా ఆయన పనిచేసి తెలుగువారి కీర్తిని ఎల్లలు దాటించారన్నారు.

## 15 నెలల్లో 4,71,574 మందికి

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**

**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**

**దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**

# ఉద్యోగాలిచ్చాం

విజయనగరం: ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.



రేపు, ఎల్లుండి తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



3నలలయ్ బలయ్ కార్యక్రమం

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి



తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

## నేషన్ ఫస్ట్ ఆర్‌ఎస్‌ఎస్ నినాదం

**దేశ సేవలో ఎప్పుడూ ముందే**

**ఆర్‌ఎస్‌ఎస్ ఒక సంస్థ కాదు..ఒక నిర్మాణాత్మక శక్తి**

**శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి**



న్యూఢిల్లీ:భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్‌ఎస్‌ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్‌ఎస్‌ఎస్ అని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు.

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి




హైదరాబాద్: బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ



హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్దాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# 3నఅలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం7



హైదరాబాద్: దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడదు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్దాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు

డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని

సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు.

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు



హైదరాబాద్: తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నిస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ

ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

## కనకదుర్గమ్మకు టిటిడి తరపున పట్టువస్త్రాలు



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీమహిషాసుర మర్దిని అలంకారంలో భకత్ఉలకు దర్శనమిచ్చారు. దీంతో భక్తులు వేకువజామునుంచే అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారికి తితిదే బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకి దేవి, ఎ.రంగశ్రీ.. పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఆదేశాల మేరకు తితిదే తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చామని సుచిత్ర ఎల్లా తెలిపారు. అమ్మవారికి మహర్నవమి రోజున పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దుర్గమ్మ కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్మవారు మరింత శక్తినిచ్చి రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామన్నారు. సారెతో ఆలయానికి విచ్చేసిన తితిదే బృందానికి దుర్గగుడి అధికారులు ఘన స్వాగతం పలికారు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత

హైదరాబాద్: దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ధి కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల

సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది.

# “ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ :

**:పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ జి.నాగముని**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 1 :**

పాణ్యం నియోజకవర్గంలోని, కర్నూలు పట్టణ 35వ వార్డు ముజఫర్ నగర్ క్లస్టర్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని, ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి తో, ప్రభుత్వ అధికారులతో, నాయకులతో కలిసి పాల్గొని,లబ్ధిదారులకు పెన్షన్ నగదును ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సూపర్ హిట్ - సూపర్ సిక్స్ -సూపర్ జీఎస్టీ ల గురించి వార్త బీచ్ దగ్గర, డిమార్ట్ షోరూం దగ్గర, 19వ వార్డులో వారు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగ ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాది %ఙ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని మాట్లాడుతూ పండుగ రోజు కూడా, ఒకటోతారీఖు,ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి,ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటలకే, రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల 82 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సామాజిక పెన్షన్ల వలన ఎటువంటి పనులు చేయలేని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, తదితరుల జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కుటుంబ సభ్యులు కూడా ఈ పెన్షన్ డబ్బులు వస్తున్నందు వలన లబ్ధిదారులను ఆ ద రి స్తు న్నా ర ని న్నా ర ు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది,కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ %ఙ% తెలుగుదేశం పార్టీ నాయకులు- పురుషోత్తం రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి- ప్రభాకర్ యాదవ్, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు- నాగిరెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్- పార్వతమ్మ, డైరెక్టర్- రామాంజనేయులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిఎస్టి తగ్గింపు వల్ల రైతులకు లాభదాయకం: మండల ప్రత్యేక అధికారి రమణ రెడ్డి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్అక్టోబర్ 1**

జిఎస్టి తగ్గింపు వల్ల రైతులకు లాభదాయకమని సి.బెళగల్ మండల ప్రత్యేక అధికారి రమణ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం కొండాపురం గ్రామంలో నిర్వహించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీలు తగ్గించడం వల్ల ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు వ్యవసాయం రంగం వారికి మంచి బహుమతినిచ్చిందని అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ లో ట్రాక్టర్లు, ట్రాక్టర్ పరికరాలు, తైవాన్ స్ప్రేయర్లు, డ్రిప్పు పరికరములు, స్పింకర్లు, ఉద్యానవన పంటలైన ఆయిల్ ఫామ్, మామిడి, కొబ్బరి, వంటి వాటిపైన కూడా పాల క్యాన్లు, బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియన్స్, ఆక్వా కల్చర్ పరికరాల పై జిఎస్టి 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించిందని, డ్రోన్స్ మరియు వాటి పరికరములపై 18 నుంచి మూడు శాతానికి తగ్గించిందని, ఎరువులపై 12 శాతం నుంచి ఐదు శాతం వరకు జీఎస్టీ తగ్గినందువలన వ్యవసాయ రంగం, వ్యవసాయ రంగంపై ఆధారపడి రైతులకు, రైతులు ఉపయోగించే పనిముట్లపై జిఎస్టి ఐదు శాతం గా వర్తించి వారి పంటలకు పెట్టుబడి తక్కువ అవుతుందని తెలిపారు.ఈ నిర్ణయం రైతులకు మరియు రైతు కూలీలకు ఒక మంచి మెరుగైన జీవన ప్రమాణమని తెలిపారు. ఈ పథకం రైతులకు మంచి చేయూతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, కర్నూలు డిసిటివో సుబ్బారెడ్డి, ఏసిటిఓ మురళీకృష్ణ, వ్యవసాయ సిబ్బంది ఏఈఓ లు శిరీష, హిమ బిందు, విజయలక్ష్మి ఆఫ్రిన్, సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ



తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగో సారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది.

గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లుకాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.



# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు.

గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం

**దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది.**

కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్ద ని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

## మండలంలో ఘనంగా ఆయుధ పూజ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 1**



సి.బెళగల్ మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం,స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్సై పరమేష్ నాయక్ , డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ తరుణ్ సమక్షంలో ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు.అనంతరం ఎస్సై పరమేష్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయుధ పూజ నిర్వహించామని,మండల ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాలతో దసరా పండుగను జరుపుకోవాలని తెలిపారు. మండల ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్,రెవెన్యూ సిబ్బంది తిమ్మన్న, రఫీ, సుదర్శనం, ఎ.ఎస్సై ఆంజనేయులు,చంద్రశేఖర్,శ్రీనివాసులు, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 , జీఎస్టీ 2.0




**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 1 :**

ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజిన్ సర్కార్ - డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 %ఙ% జీఎస్టీ 2.0 ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య నందికొట్కూరు పట్టణంలోని పలు శాపులను సందర్శించి రబ్బాని కాంప్లెక్స్ నందు వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ ఎ 12% నుండి 5%కి తగ్గింపు కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం తగ్గిన జీఎస్టీ రేట్ల రేట్లపై ప్రజలకు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ లు మరియు సూపర్ 6 బెనిఫిట్స్ వాటి బెనిఫిట్స్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు పొందుతున్నారు. అందులో సందేహం లేదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల వారికి మరి సూపర్ గిఫ్ట్ గా ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి ప్రకటించడంలో రాష్ట్ర ప్రజల అత్యంత ఆనందంగా ఉన్నారు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ అద్భుతంగా ఎంత విజయవంతం అయ్యింది. కేంద్ర ప్రభుత్వం న ప్రకటించిన జిఎస్టి విధానంప్రతి కుటుంబానికి రూ కూడా 15వేల వరకు ఆదా అవుతుందని మీడియా ద్వారా పట్టణ ప్రజలకు తెలియజేశారు. కాబట్టి రేపటి నుంచి 15 రోజులు పాటు ప్రతి రోజు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి అని క్లస్టర్,యూనిట్ ఇంచార్జి ,బూత్ ఇంచార్జీ లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, ప్రసాద రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, భాస్కర్ రెడ్డి రబ్బాని, జాకీర్ హుస్సేన్, మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 1 :**



నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో నిరుపేదలకు అండ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బుధవారం సీనియర్ నాయకులు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సున్నంపల్లి శ్రీనివాసులు, మాండ్ర పురుషోత్తం రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి, బూత్ ఇంచార్జ్ సాంబశివుడు, బూత్ ఇంచార్జ్ ప్రవీణ్, పాలబాబు, రంగస్వామి, ఫరూక్,రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

## వ్యవసాయ శాఖ పత్తికొండ మండలం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి పత్తికొండ అక్టోబర్ 1 బుధవారం**

**వ్యవసాయ యంత్ర పరికరాలపై జిఎస్టి 12% నుంచి 5% కు తగ్గింపు GST పై అవగాహన సదస్సు**




సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం ఈరోజు పత్తికొండ మండలంలో జూటూరు మరియు చిన్నహుల్తీ గ్రామాలలో జిఎస్టి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఏ వెంకటరాముడు అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి పత్తికొండ అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు పత్తికొండ ఏ మోహన విజయకుమార్ హాజరయ్యారు రైతులకి మరియు ప్రజలకి %+ూ% లో ఉన్నటువంటి 4స్లాబుల ను 5%, 12%, 18%,28% మరియు కేంద్ర ప్రభుత్వం గత నెల22/09/25 నుండి అమల్లోకి తీసుకువచ్చింది అయితే రెండు స్లాబులుగా మాత్రమే నిర్ణయించడం జరిగింది తగ్గిన జిఎస్టి స్లాబుల గురించి 5% 18% రైతులకి మరియు వ్యవసాయ ట్రాక్టర్లకు వ్యవసాయ యంత్ర పరికరాలకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు అమ్మకాలపై ట్రాక్టర్ విడిభాగాలపై డ్రోన్ల కొనుగోలుపై పాడి పరిశ్రమ పాలక్యాన్లు పై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ పై ఆక్వా కల్చర్ పరికరాలపై జిఎస్టి 5% మాత్రమే ద్వారా లావాదేవీలు జరపవచ్చును అలాగే రైతులు పండిన పంటలను మార్కెట్కు అమ్మినప్పుడు వివిధ స్లాబులవారిగా అమ్మకాలు జరిపేవారు కానీ వ్యవసాయ శాఖలో 12% జిఎస్టి ద్వారా కొనుగోలు చేసేవారు కానీ ఇప్పుడు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా యంత్రాలపై 5% ద్వారా అమ్మకాలు కొనుగోలు తగ్గింది ఇది రైతుల గమనించగలరని తెలియజేయడం జరిగినది

అలాగే జుటూరు మరియు చిన్న ఉల్తి గ్రామంలో రైతులతో మరియు ట్రాక్టర్ పరికరాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది వ్యవసాయ యంత్ర పరికరాలను రైతు సేవా కేంద్రంలో ఉంచి ప్రదర్శించడం జరిగినది అలాగే రైతులకి వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 12% నుండి5% తగ్గింపు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది అలాగే మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో ఈరోజు అన్ని రైతు సేవ కేంద్రంలో ఉన్న సిబ్బంది జిఎస్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకి మరియు రైతులకు ఇంటింటికి జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో S లావణ్య ఆదోని సెల్ టాక్స్ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ మరియు T సందీప్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ఆదోని జిఎస్టి ఆఫీస్%MIAO% ఖాజా హుస్సేన్ పంచాయతీ సెక్రెటరీ చిన్న ఉల్తి రవికుమార్ AEOs S రియాజ్ భాషా MK శ్రీనాథ్ RSK సిబ్బంది పరమేష్ నాయక్ రంగాచారి ప్రియాంక మాబున్నీ అలాగే చిన్న ఉల్తి మరియు గ్రామ రైతులు గ్రామ పెద్దలు జూటూరు సర్పంచి భాస్కర్ రెడ్డి గ్రామ నాయకులు రైతులు పెద్దలు పాల్గొన్నారుA వెంకట రాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ

## అవ్వ తాతల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 1**




పెంచిన పింఛన్లతో అవ్వ తాతల ముఖాలలో ఆనందం, చిరునవ్వు చూస్తున్నామని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం పలుకుదొడ్డి గ్రామంలో అధికారులు, తెలుగుదేశం కార్యకర్తలతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇంటింటికి వెళ్లి అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే 90 శాతం హామీలను అమలు చేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతోనే రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్గా ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రతి నెల ఒకటవ తారీఖున పెన్షన్ల పంపిణీ చేసి అవ్వ తాతల, వితంతువులు, వికలాంగుల ముఖాలలో చిరునవ్వును చూస్తున్నామని తెలిపారు. అనంతరం ఉల్లి రైతులకు నష్టపరిహారంగా హెక్టర్కు 50 వేల రూపాయలను అందజేస్తున్నామని, రైతులెవ్వరు అధైర్య పడకుండా ఉల్లి పంటను ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు మార్కెట్లో అమ్ముకోవాలని తెలిపారు. అనంతరం పలుకు దొడ్డి, సి.బెళగల్ గ్రామాలలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులు, వస్త్రాలు, మోటార్ వాహనాలు మరియు రైతులకు రైతు పరికరాలు అందుబాటు ధరలో ఉంటాయని తెలిపారు. అనంతరం పలుకు దొడ్డి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఏపీఓ రామన్న, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, కోడుమూరు తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, హనుమంతు గౌడ్, మద్దిలేటి, గిడ్డయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో గుడికల్ గ్రామ ఎస్సీ

### కాలనీ ప్రజల ఇళ్లలోకి నీరు చేరిన బాధితులను ఆదుకుని వారికి అండగా ఉంటానని అభయాస్తమించిన బి వి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు అక్టోబర్ 1 బుధవారం**



కడివెళ్ల గ్రామ ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు వేసి చిన్నారుల కష్టాలను తీరుస్తానని హామీ ఇచ్చిన ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వర్ రెడ్డి ఎం సి గిడ్డయ్యఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు మరియు పందికోన ఈరన్న దళిత నాయకులు ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఎం సి.గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న దళిత నాయకులు మరియు ఎంఎస్పి గుడికళ్ గ్రామ ఉపాధ్యక్షుడు విజయ్ మరియు గుడికల్ గ్రామ ప్రజలు వీరందరూ కలిసి మొదటగా ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నిన్నటి రోజున కురిసిన అకాల వర్షానికి గుడికల్ ఎస్సీ కాలనీ అంత జలమయం కావడంతో కష్టార్జితంతో సంపాదించుకున్న ధాన్యము డబ్బులు ఇతర డాక్యుమెంట్లు విలువైనట్టు కూడా వర్షానికి పాడవడం జరిగింది. కాబట్టి ఇలాంటి ప్రకృతి విపత్తుల మరల జరగకుండా గుడికల్ ఎస్సీ కాలనీలో శాశ్వతంగా ఒక కల్వర్ తోనే ఏర్పాటు చేసి వరదలు నివారించాలని ప్రజలు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న దళిత నాయకులు మరియు విజయ్ వీరందరూ కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులకు డాక్టర్ బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. తదనంతరం ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వరరావు రెడ్డి గారు స్పందిస్తూ వర్షాల నుండి కోల్పోయిన వారికి నిత్యవసర సరుకులు అందజేసి మరియు ఆ ప్రాంతాలలో ప్రజలకు రోగాలు బారిన పడకుండా శానిటేషన్ చేయించి శాశ్వత వరదల నివారణ నిమిత్తం కల్వర్టును ఏర్పాటు

చేస్తామని స్పష్టమైన హామీ గుడికల్ గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలకు ఇవ్వటం జరిగింది. తదనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న ఎమ్మిగనూరు మండలం కడివేల గ్రామం ఎస్సీ కాలనీలో కూడా సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వరరావు రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. తదనంతరం ఈ రెండు గ్రామాల సమస్యలపై ఎమ్మిగనూరు ఎంపీడీవో బంగారమ్మ గారికి కూడా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## వసతి కేటాయింపులో సామాన్య భక్తులకు పెద్దపీఠ

**డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్**

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 01.**



శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సామన్య భక్తులకు వసతి కేటాయింపులో పెద్దపీఠ వేసినట్లు టీటీడీ వసతి విభాగం డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్ అన్నారు. తిరుమలలోని రామ్ భగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో

ఆయన బుధవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరుడవాహనం రోజున వీఐపీల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ సామాన్య భక్తులకు దాదాపు 2500 గదులు కేటాయించామని చెప్పారు. సాధారణ రోజుల్లో సామన్య భక్తులకు 50 శాతం కేటాయిస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో నూతన యాత్రికుల వసతి సముదాయం -5 అందుబాటులోకి రావడంతో వసతి గదుల కోసం ఒత్తిడి తగ్గిందని తెలియజేశారు. ఇందులో 2400 లాకర్లు భక్తులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అన్నప్రసాదం, కల్యాణకట్ట సౌకర్యాలను అందుబాటులో ఉంచి 10వేల మంది భక్తులకు వసతి కల్పించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.

## చక్రస్నానం ఏర్పాట్లను తనిఖీ చేసిన టిటిడి ఈవో


**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 01**



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీ కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు. చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశించిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి రథోత్సవం





### భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

### గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 01**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో %-% స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా శరన్నవరాత్రోత్సవాలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 1**



సి.బెళగల్ మండల వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సి.బెళగల్ లోని కొత్త బస్టాండ్ ఆవరణంలోని ఈశ్వరాలయంలో పార్వతీదేవి, పాత బస్టాండ్ ఆవరణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, పోలకల్ సంత బజార్ లోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు బుధవారం మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి సుదర్శనమాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమార్చనను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఉత్తేజిత దినపత్రిక





## సమ్మెకు సిద్ధమైన ప్రభుత్వ ఉద్యోగులు..

# మే 15 నుంచి బంద్..?

**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించిన దాని ప్రకారం.. ఈ నెల 15వ తేదీ నుండి అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేపట్టనున్నారు. దీంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోనున్నాయి. అంతేకాకుండా.. జూన్ 9వ తేదీన హైదరాబాద్ నగరంలో దాదాపు 50 వేల మంది ఉద్యోగులతో ఒక భారీ మహాధర్నా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

గత 16 నెలలుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు .. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై వేచి చూసే ఓపిక లేదని తేల్చి చెబుతున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోగా, కనీసం చర్చలకు కూడా పిలవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అనేక ముఖ్యమైన డిమాండ్లను ఉద్యోగులు ముందుకు తెచ్చారు. వాటిలో ముఖ్యమైనవి పెండింగ్‌లో ఉన్న రూ. 9 వేల కోట్ల బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలి, ఉద్యోగులకు త్వరగా పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని అమలు చేయాలిజజ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈ డిమాండ్లతో పాటు, ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు పట్టుబడుతున్నారు.

తమ నిరసనను మరింత తీవ్రతరం చేయడానికి ఉద్యోగులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. వర్క్ టు రూల్ (నిబంధనల ప్రకారం మాత్రమే పని చేయడం), పెన్ డౌన్ (పనిని నిలిపివేయడం).. సామూహిక సెలవుల వంటి చర్యల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వారు యోచిస్తున్నారు. ఈ ఉద్యమంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగుల ఐక్య పోరాటం ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపుతుందో లేదో చూడాలి.

ఇదిలా ఉండగా.. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో పాటు తాను కూడా కార్మికుల సమస్యలను వినడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం.. ప్రయాణికుల సౌకర్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. సంస్థ ప్రస్తుతం నష్టాల నుండి క్రమంగా కోలుకుంటోందని, సమస్యలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని ఆయన వివరించారు. ఈ సమయంలో సమ్మెకు వెళ్లడం సరికాదని, కార్మికులు సహకరించాలని ఆయన కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు.

## పక్క రాష్ట్రాల వారికీ తెలంగాణలో రేషన్ కార్డులు



**తెలంగాణ:** ప్రభుత్వం అందించే ఉచితాలు అవసరమా? లేదా? అనే విషయంపై ప్రస్తుతం విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఉచిత పథకాలు ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన భారం మోపుతాయని.. కొన్నిసార్లు అర్హత లేని వ్యక్తులు కూడా పొందే అవకాశం ఉంటుందని కొందరి అభిప్రాయం. అన్నీ ఉచితంగా లభిస్తే ప్రజలు పనిచేయడానికి లేదా స్వయం సమృద్ధి సాధించడానికి ప్రయత్నించకపోవచ్చునని.. ఇది దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తుందని కూడా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక కామెంట్స్ చేశారు. వాస్తవంగా చెప్పాలంటే ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలు తగ్గించాలని అన్నారు. 'ప్రభుత్వంలో ఉండి చెప్పకూ డదని కానీ.. ఉచితాలు తగ్గించాలి. ఉచితం కేవలం అర్హులకు మాత్రమే ఉండాలి. నిరుపేదకు ఉండాలి. తినటానికి తిండిలేని వాడికి మాత్రమే బియ్యం ఇవ్వాలి. అమ్ముకునేవాడికి ఇవ్వటం కరెక్ట్ కాదు. ఎన్టీరామారావు రూ.3 బియ్యం ఉన్నప్పుడు రూ.2కు ఇస్తే దేవుడన్నారు. ఇప్పుడు రూ. 60 అయినా ఉచితంగా ఇస్తా రా..? ఇది పద్ధతి కాదు. మీ ఊర్లో రేషన్ కార్డులు లేనివారిని ఓ 10, 20 మందిని తీసుకురండి. అంటే అందరూ పేదవాళ్లేనా..? తెలంగాణలో ఉన్న కుటుంబాలే కోటి పది లక్షలు. రేషన్ కార్డులు మాత్రం కోటి 25 లక్షలు. అంటే పక్క రాష్ట్రాల వారికి కూడా ఇక్కడ కార్డులు ఉన్నయ్.' అని తుమ్మల వ్యాఖ్యానించారు.

ఇక ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. గతంలో పంట దిగుబడికి ఎక్కువ సమయం పట్టేదని.. కానీ, ఇప్పుడు నాణ్యమైన విత్తనాలు, మొక్కల వల్ల మూడేళ్లలోనే దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చునని అన్నారు. రాష్ట్రమంతటా ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశం ఉందని.. రైతులు తమ అనుభవంతో పాటు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. కలెక్టర్లకు లక్ష రూపాయల జీతం ఉంటే.. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎకరానికి అన్ని ఖర్చులు పోను నెలకు రెండు లక్షల ఆదాయం వస్తుందన్నారు. వరి సాగులో కూడా కొంతవరకు ఆరుతడి విధానాన్ని పాటించాలని, వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

# లిక్కర్ స్కామ్‌తో ప్రస్తుత ఎంపీకి లింక్..



**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కేశినేని సోదరుల ఆరోపణలతో వేడెక్కాయి. మాజీ ఎంపీ కేశినేని నాని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తూ, ఎంపీ కేశినేని చిన్ని మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన వారితో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపిం చారు. దీనికి ప్రతిగా చిన్ని స్పందిస్తూ నాని ఆరోపణలను ఖండించారు. పాత విషయాలను వెలికితీసి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కేశినేని బ్రదర్స్ మధ్య వార్ కొనసాగుతోంది. మొన్నటి వరకు ఉర్సా కంపెనీ భూముల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేసిన మాజీ ఎంపీ కేశినేని నాని.. తాజాగా ఎంపీ చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాస్తూ ఓ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారిన మద్యం కుంభకోణంలో అరెస్టైన కీలక వ్యక్తులతో విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి సంబంధాలున్నాయని ఆరోపణలు చేశారు.

కేశినేని చిన్నికి మద్యం స్కామ్‌లో అరెస్టయిన కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన సన్నిహితుడు దిలీప్ పైలాలతో సంబంధాలున్నాయని ఆరోపించారు కేశినేని నాని. 'మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, ఆయన భార్య జానకీ లక్ష్మీతో కలిసి ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ఎల్ఎల్‌పీ అనే సంస్థలో భాగస్వాములుగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, ప్లాట్ నెం.9, సర్వే నెం.403 చిరునామాతో ఈ సంస్థ నమోదైంది. అలాగే కేసిరెడ్డి, దిలీప్ పైలా నిర్వహిస్తున్న ఇషాన్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఇదే చిరునామాతో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ రెండు సంస్థలు ఒకే అధికారిక ఈ-మెయిల్ ఐడీని వినియోగిస్తున్నాయి.. ఈ రెండు సంస్థల మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టం చేస్తోంది. కేశినేని చిన్ని మద్యం కుంభకోణంతో సంబంధం ఉన్న నిధులను పెద్ద మొత్తంలో అక్రమంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్, విదేశీ కంపెనీలలో పెట్టుబడులుగా మళ్లించారని నాకు సమాచారం ఉంది. ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే జోక్యం చేసుకుని, ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి.. వారిపై చర్యలు తీసుకుని న్యాయాన్ని నిలబెట్టాలి' అని కోరారు కేశినేని నాని.

కేశినేని నాని. చేసిన ఆరోపణలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కౌంటరిచ్చారు. 'కేశినేని నాని నీ నీతిమాలిన ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, మా పార్టీ కేడర్‌కు స్పష్టత ఇవ్వడం కోసమే.. వెన్ను పోటు దారుడు, నయవంచకుడు, నమ్మక ద్రోహి, జగన్ రెడ్డికి గూఢచారిగా పని చేసిన వ్యక్తివి నువ్వు. నేడు పనిగట్టుకుని చేసే పనికిమాలిన పసలేని ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. నేను క్రియాశీల రాజకీయాల్లో అడుగు పెట్టడానికి ముందు మా సంస్థకు చెందిన ఆస్తి సరిహద్దు లో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంస్థకు చెందిన స్థలం ఉండటం కారణంగా సంయుక్తంగా నిర్మాణం చెపట్టడాడానికి 2021లో రిజిస్టర్ అయిన సంస్థ. దీనికి సంబంధించిన వివరాలు పబ్లిక్ డొమైన్‌లో అందరికి అందుబాటులో ఉండేవే' అన్నారు.

'క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని నిర్ణయం తీసుకున్న తర్వాత కేసిరెడ్డి సంస్థతో ఎటువంటి నిర్మాణాలు జరపకుండా ఆనాడే నిర్ణయం తీసుకోడం జరిగింది. ఆ నిర్ణయం కారణంగా ఆర్థికంగా నష్టపోవడం జరిగింది.. అమెరికా, దుబాయ్ కంపెనీలు అంటూ నాని సృష్టించిన ఫేక్ కంపెనీలను నిరూపించాల్సిన భాధ్యత.. నాపై ఆరోపణలు చేసిన వారిపైనే ఉంటుంది. జగన్ రెడ్డి లాంటి కాలకేయుడు పాలనలో కన్నతల్లి లాంటి పార్టీని వెన్ను పోటు పొడిచి.. జే గ్యాంగ్‌తో కుట్రపన్ని ఈ సదరు 'పెద్ద' చిమ్మిన విషం ప్రజలు, పార్టీ మరువలేదు. నీలో సత్తా ఉంటే నాకు కేసిరెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలను నిరూపించు.. లేదంటే ఉత్తరాల పేరుతో ఉత్త చెత్త కట్టిపెట్టు' అన్నారు చిన్ని.

# అన్నదాత సుఖీభవ పథకం వారందరికి వర్తించదు..

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెటుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధమైంది. ప్రతి రైతు కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అర్హులైన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఈ పథకం రాష్ట్రంలోని రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేయగా.. ఈ నెలలో మరో రెండు హామీల (రెండు పథకాలు)ను నెరవేర్చేందుకు సిద్ధమైంది. ఈ రెండు పథకాల్లో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ.. ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20వేలు సాయం అందిస్తారు. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ.20వేలల్లో 'పీఎం కిసాన్' పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ఈ పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను వ్యవసాయ శాఖ విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే.

ఈ అన్నదాత సుఖీభవ పథకాన్ని భార్య, భర్త, పిల్లలు ఒక కుటుంబంగా పరిగణిస్తారు. పెళ్లయిన పిల్లలను వేరే కుటుంబంగా చూస్తారు.. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమలకు సంబంధించిన పంటలు సాగు చేసేవారు కూడా ఈ పథకానికి అర్హులే అని ప్రభుత్వం తెలిపింది. కానీ ఆర్థికంగా బాగా ఉన్నవారికి ఈ పథకం వర్తించదు. 'రాష్ట్రవ్యాప్తంగా మాజీ, ప్రస్తుత లోక్‌సభ.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్ పర్సన్లు వంటి రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన లేదా నిర్వహిస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కాదు' అని అధికారులు తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసేవారు, స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు కాదు. ఇటు నెలకు రూ.10 వేలు లేదా అంతకంటే ఎక్కువ పెన్షన్ తీసుకునే వారు అనర్హులే. అయితే మల్టీ టాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్ డి ఉద్యోగులకు



మినహాయింపు ఉంది.. ఈ పథకానికి అర్హులే.

జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందని.. అందుకే . ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ కార్యకర్తలకు సూచించారు. తల్లికి వందనంపథకం కింద చదువుకునే పిల్లలకు స్కూళ్లు ప్రారంభించే ముందు రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో మిగిలిన చాలా కార్పొరేషన్లకు ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించామని, మిగిలిన నామినేటెడ్ పోస్టులను కూడా త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు తెలిపారు.

# ఉచిత సన్నబియ్యం పథకం.. అర్హతలు... దరఖాస్తు విధానం

**తెలంగాణ:** తెలంగాణ ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాలకు ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఆరుగురు వ్యక్తులకు 6 కిలోల చొప్పున నెలకు 36 కిలోల సన్నబియ్యం అందిస్తున్నారు. దీంతో పేదలకు సన్నబియ్యం అందడమే కాకుండా, రాష్ట్రంలో సన్నబియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి. బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. సన్నబియ్యం పథకానికి ఎవరు అర్హులు? రేషన్ కార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

రాష్ట్రంలోని పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఉచిత సన్న బియ్యం పథకం' ప్రారంభించింది. రేషన్ షాపుల (ప్రజా పంపిణీ కేంద్రాలు) ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, పేదలకు సన్నబియ్యం అందుతోంది. 2025 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. కుటుంబంలో ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందజేస్తున్నారు. రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోంది.

బియ్యం పంపిణీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఒక కిలో బియ్యంపై రూ.40 వరకు ఖర్చు అవుతోంది. ఇంత ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యాన్ని కొంత మంది మాత్రమే తింటున్నారు. మధ్య తరగతి ప్రజలు రేషన్ షాపులో తెచ్చుకున్న ఈ దొడ్డు బియ్యాన్ని కిలోకు రూ. 8 నుంచి 10కి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. వ్యాపారులు ఆ బియ్యాన్ని మళ్లీ పాలిష్ చేసి హోటళ్లకు, టిఫిన్ సెంటర్లకు, దుకాణాలకు విక్రయిస్తున్నారు. కొంత మంది వ్యాపారులు గ్రామాల్లో బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. దీనివల్ల ఈ పథకం ప్రయోజనం నెరవేరకపోవడమే కాకుండా.. తప్పుదారి పడుతోంది. వేల కోట్ల రూపాయలు దళారులు, అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడింది. పేదలకు సన్న బియ్యం అందుతోంది. దీంతో ఈ పథకానికి మంచి స్పందన వస్తోంది.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2025 ఉగాది కానుకగా సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. రేషన్ కార్డులపై గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయగా.. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు.

# 'రాజీవ్ యువ వికాసం' అప్లయ్ చేశారా..?

**తెలంగాణ:** రాజీవ్ యువ వికాసం పథకం అప్లయ్ చేసుకున్న వారికి అలర్ట్. ఈ పథకం ద్వారా రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి కానుంది. తక్కువ సిబిల్ స్కోరు, గత రుణాల బకాయిలు ఉన్నవారి దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి 16 లక్షల పైగా దరఖాస్తులు రాగా.. మండల స్థాయిలో పరిశీలన పూర్తయింది.

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించేందుకు రేవంత్ సర్కార్ రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా సొంత వ్యాపారం చేయాలనుకునే యవతకు ఆర్థిక సాయం చేయనున్నారు. రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేయనున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని సర్కార్ నిర్ణయించింది.

అయితే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ కీలకంగా మారనుంది. పథకానికి అప్లయ్ చేసుకున్న లబ్ధిదారుల్లో తక్కువ సిబిల్ స్కోర్ ఉన్న దరఖాస్తుదారుల రుణాలు తిరస్కరించే అవకాశం ఉంది. గతంలో వ్యవసాయ, గృహ, వాహన లేదా వ్యక్తిగత రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని వారి దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోరని తెలుస్తోంది. రుణాలు, వడ్డీ చెల్లించని డిఫాల్టర్లు, తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారిని మినహాయిస్తే.. దాదాపు 60 శాతం మంది అర్హత సాధిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ పథకం కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి సిబిల్ స్కోర్‌ను బ్యాంక్ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కోసం ఒక్కో దరఖాస్తుకు రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేయాలని కొన్ని బ్యాంకులు నిర్ణయించాయి. ఈ విషయాన్ని బ్యాంక్ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి తెలియజేశారు. మొత్తం 16 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. ఒక్కో దరఖాస్తుకు రూ. 100 వసూలు చేసినా బ్యాంకులకు సుమారు రూ. 16 కోట్ల ఆదాయం వస్తుంది. అయితే, బ్యాంకుల ఈ ఫీజు వసూలు ప్రతిపాదనను ఎస్సీ సంక్షేమ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో సిబిల్ స్కోర్ తనిఖీకి ఫీజు మినహాయింపు ఇవ్వాలని బ్యాంకులను ప్రభుత్వం కోరనుంది.

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి 16,25,441 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో అత్యధికంగా బీసీల నుండి 5,35,666, ఎస్సీల నుండి 2,95,908, ఎస్టీల నుండి 1,39,112, ఈబీసీల నుండి 23,269, మైనారిటీల నుండి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీల నుండి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు మండల స్థాయి అధికారులు 70 శాతం దరఖాస్తులను పరిశీలించారు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత.. బ్యాంకు అధికారులు వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారు. అర్హుల జాబితాను ఈ నెల చివరి నాటికి మండల అధికారులు కలెక్టర్‌కు పంపుననున్నారు. అనంతరం తుది జాబితాను విడుదల చేసి ప్రభుత్వానికి అందజేస్తారు.

# అమ్మాయితో ఎమ్మెల్యేకు ఫోన్.. ఎంతకు తెగించార్రా..!

**జగిత్యాల:** పట్టణంలో గల్ఫ్ ఏజెంట్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. నవీన్ అనే వ్యక్తి ఓ యువతిని టెలీ కాలర్‌గా నియమించుకొని.. లక్ష్మి గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో అనుమతి లేకుండా గల్ఫ్ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్నాడు. ఆ యువతి ఎమ్మెల్యే అది శ్రీనివాస్‌కు ఫోన్ చేయడంతో ఈ దందా బయటపడింది. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు దాడి చేసి నవీన్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏజెన్సీల వివరాలు తెలుసుకున్నాకే డబ్బులు చెల్లించాలని పోలీసులు హెచ్చరించారు.

గల్ఫ్ దేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలుకుతూ తెలంగాణలోని అమాయక ప్రజల నుంచి కొంతమంది ఏజెంట్లు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ వీసాలు, తప్పుడు ఉద్యోగ ఒప్పందాలు సృష్టించి నిరుద్యోగులను మోసగిస్తున్నారు. చాలా మంది బాధితులు గల్ఫ్‌కు చేరుకున్న తర్వాత అక్కడ ఉద్యోగాలు, జీతాలు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరిని అక్రమంగా తరలించి అక్కడ బందీలుగా చేసి చిత్రహింసలు పెడుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.

మోసగాళ్ల వలలో చిక్కుకున్న బాధితులు తమ డబ్బులు కోల్పోవడమే కాకుండా, భవిష్యత్తుపై ఆశలు కూడా వదులుకుంటున్నారు. ఈ మోసాల వెనుక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందని, నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. అయినా గల్ఫ్ ఏజెంట్ల మోసాలు ఆగటం లేదు. తాజాగా.. ఓ ఎమ్మెల్యేకే బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. ఓ అమ్మాయిని టెలీ కాలర్‌గా నియమించుకొని ఎమ్మెల్యేకు ఫోన్ చేయించారు. గల్ఫ్ పంపిస్తామంటూ మాయ మాటలు చెప్పారు. దీంతో సదరు ఎమ్మెల్యే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా.. అసలు గుట్టు బయటపడింది.

జగిత్యాల జిల్లాలో గల్ఫ్ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ట్రావెల్స్ దందా వెలుగులోకి వచ్చింది. సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన నవీన్ అనే వ్యక్తి.. ఓ అమ్మాయిని టెలీ కాలర్‌గా నియమించి జగిత్యాలలోని జంబిగద్దెలో అనుమతి లేకుండా లక్ష్మి గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో ఈ అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఆ యువతి అమాయక ప్రజలకు ఫోన్లు చేసి గల్ఫ్‌కు పంపిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేస్తోంది.

సదరు అమ్మాయి ఎమ్మెల్యే అది శ్రీనివాస్‌కు ఫోన్ చేసి గల్ఫ్ పంపిస్తానని తీయ్యగా మాట్లాడి మోసం చేసే ప్రయత్నం చేసింది. ఈ దందాపై ఎమ్మెల్యే ప్రశ్నించగా.. ఆ యువతి ఆయనపైనే ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఆదివారం పోలీసులు ట్రావెల్స్‌పై దాడి చేసి, ఎలాంటి అనుమతులు లేవని గుర్తించి నవీన్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. రిక్రూటింగ్ ఏజెన్సీల గురించి పూర్తిగా తెలిస్తేనే డబ్బులు చెల్లించాలని సూచిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సులో ...?

**కరీంనగర్:** కరీంనగర్-2 డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సులో ఒక డ్రైవర్ 11 మంది ప్రయాణికులకు నకిలీ టికెట్లు ఇచ్చి రూ. 3,740 కాజేసే ప్రయత్నం బొల్లారం వద్ద తనిఖీల్లో బయట పడింది. కొందరికి పాత టికెట్లు, మరికొందరికి చేతితో రాసిన టికెట్లు ఇచ్చాడు. ఈ ఘటనపై డిపో మేనేజర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర డిపోల్లోనూ ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం. టికెటింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని అధికారులు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సుల్లో కొందరు డ్రైవర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తూ సంస్థకు నష్టం కలిగిస్తున్న ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. కరీంనగర్-2 డిపోకు సుమారు వంద వరకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వీటి నిర్వహణ బాధ్యతను జేబీఎం అనే ప్రైవేట్ సంస్థ చూసుకుంటోంది. ఈ బస్సుల్లో టిమ్ (టికెట్ ఇష్యూయింగ్ మెషిన్) ద్వారా డ్రైవర్‌లే టికెట్లు జారీ చేస్తుండటంతో కొందరు డ్రైవర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటనలో.. శనివారం ఉదయం కరీంనగర్ నుండి జేబీఎస్‌కు వెళ్తున్న ఒక ఎలక్ట్రిక్ బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా.. అందులో 11 మందికి డ్రైవర్ నకిలీ టికెట్లు ఇచ్చి రూ. 3,740 సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశాడు. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మోసపోయిన ప్రయాణికుల్లో ఐదుగురికి ఇదివరకే జారీ చేసిన టికెట్లను ఇవ్వగా.. మరో ఆరుగురికి టిమ్ పనిచేయడం లేదంటూ తెల్ల కాగితంపై టికెట్ రాసిచ్చినట్లు సమాచారం. ఈ అక్రమం బొల్లారం వద్ద ఆర్టీసీ అధికారులు సాధారణ తనిఖీలు చేస్తుండగా బయటపడింది.

ఈ విషయంపై కరీంనగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఘటన తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నిబంధనల ప్రకారం సంబంధిత డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అయితే.. కరీంనగర్-2 డిపో ఒక్కటే కాదు.. ఇతర డిపోల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల్లో టికెటింగ్ ప్రక్రియలో ఉన్న లొసుగులను కొందరు డ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం.

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ బాధ్యత ప్రైవేట్ సంస్థకు అప్పగించినప్పటికీ.. టికెటింగ్ విషయంలో ఆర్టీసీ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతి ట్రిప్‌లోనూ టికెట్ల జారీని పర్యవేక్షించడం.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. టిమ్‌ల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయడం .. డ్రైవర్లకు టికెటింగ్ ప్రక్రియపై మరింత శిక్షణ ఇవ్వడం కూడా అవసరం. ఇలాంటి చర్యలు తీసుకుంటేనే ఆర్టీసీకి జరుగుతున్న నష్టాన్ని నివారించవచ్చు. ప్రయాణికుల డబ్బును కాపాడవచ్చు. ఇతర డిపోల్లో కూడా ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇలా వండి తింటే బరువు పెరగరు..







అన్నం వండడం.. ఇది వండడానికి కూడా ఓ పద్ధతి ఉంటుందా అంటే ఉందంటున్నారు నిపుణులు. అదేంటో తెలుసుకోండి.
అన్నం ఇలా వండి తింటే బరువు పెరగరు.. మరెన్నో లాభాలు.. బియ్యంలో చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకానికి ఒక్కో ప్రత్యేక రుచితో పాటు పోషక విలువలు ఉంటాయి. ఈ అన్నం తింటే ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. అయితే, ఇవి మనం ఎలా వండాం.. ఎలా తిన్నామనేదానిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి, అన్నం సరిగ్గా ఎలా వండాలో కూడా తెలుసుకోండి..
అన్నం.. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అన్నం తినకూడదని అనుకుంటారు. కానీ, ఆయుర్వేద డాక్టర్ చైతాలీ రాథోడ్ ఇదే విషయంలో బరువు తగ్గడం, షుగర్, థైరాయిడ్, పిసిఓడి వంటి సమస్యలు ఉన్నప్పటికీ అన్నం తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.
బియ్యంలోని పోషకాలు.. అన్నం సరిగ్గా వండి తింటే బియ్యం గరిష్ఠ ప్రయోజనాలు పొందొచ్చు. అది ఎలా వండాలో సరైన పద్ధతి, అన్నం తినడం వల్ల కలిగే లాభాలు తెలుసుకోవాలి. బియ్యం కార్బోహైడ్రేట్స్‌కి మంచి మూలం. ఇవి శరీరానిక శక్తిని అందిస్తాయి. గ్లూటెన్ రహితమైనది, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, బి విటమిన్స్ వంటి అనేక ముఖ్య పోషకాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా తక్కువ సోడియం కంటెంట్ ఉంటుంది. బియ్యం ఫైబర్‌కి మూలం. జీర్ణక్రియకి హెల్ప్ అవుతుంది. రక్తంలో చక్కెరని కంట్రోల్ చేస్తుంది.
ఎలా వండాలి.. బియ్యాన్ని వండే ముందు వాటిని డ్రై రోస్ట్ చేయాలి. ఇలా రైస్‌ని స్టోర్ చేసి స్టోర్ కూడా చేస్తుంది. దీని వల్ల రుచి పెరగడమే కాకుండా స్టార్చ్ కూడా తగ్గుతుంది. అన్నం మొత్తగా కాకుండా పొడిపొడిగా వస్తుంది.
ఉడికించడం.. వేయించిన బియ్యాన్ని 1 కప్పు రైస్‌కి 4 కప్పుల నీరు పోసి 1 టేబుల్ స్పూన్ ఆవు నెయ్యి కొద్దిగా ఉప్పు వేసి ఉడికించండి. అన్నం ఉడికిన తర్వాత ఎక్కువగా ఉన్న నీటిని తీసేయాలి. వీటిని మీరు గంజిలా తాగడం, లేదా సూప్స్‌లా చేసుకోవచ్చు. అన్నాన్ని పప్పులు, కూరగాయలతో ఎంజాయ్ చేయొచ్చు.
ఇవి మరువొద్దు.. ఇలా అన్నం వండి తింటే బరువు పెరగరు. ఎలాంటి సమస్యలు రావు. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. తక్కువగా తిన్నప్పుడు మాత్రమే ఈ లాభాలు. ఎక్కువగా తింటే ఎలాంటి లాభాలు ఉండవు. ఆవు నెయ్యి కలపడం వల్ల పోషకాలు పెరుగుతాయి. కాబట్టి అస్సలు మరవకండి.

# మచ్చలు, పిగ్మెంటేషన్







ముఖంపై మచ్చలు ఉంటే చూడ్డానికి బాగోదు. అలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.
ఎర్రకందిపప్పుని ఇలా ప్యాక్ వేస్తే ముఖంపై మచ్చలు, పిగ్మెంటేషన్ మాయం..
పిగ్మెంటేషన్.. దీని కారణంగా ముఖంపై మచ్చలు ఏర్పడతాయి. ఈ సమస్య రావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. ఎండలో ఎక్కువగా ఉండడం వల్ల కూడా ట్యాన్ ఎక్కువగా ఏర్పడి పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. ఈ సమస్య దూరమవ్వడానికి చాలా ఇంటి చిట్కాలు ఉన్నాయి. అందులో భాగంగా ఎర్ర కందిపప్పుని వాడడం వల్ల మచ్చలు, ట్యాన్ దూరమవుతుంది.
ఎర్రకందిపప్పు.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎర్ర కందిపప్పు బాగా హెల్ప్ చేస్తుంది. ఇందులో సహజ బ్లీచింగ్ ఏజెంట్స్‌ని కలిగి ఉంటుంది. దీనిని రాయడం వల్ల ముఖంపై నల్ల మచ్చలు దూరమవుతాయి. అంతేకాకుండా మంచి రంగు కూడా వస్తుంది. దీనిని రాస్తే డార్క్ స్పాట్స్, పిగ్మెంటేషన్ దూరమై స్కిన్ మెరుస్తుంది.
పాలు.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో పాలు కూడా మేలు చేస్తాయి. ఇవి మంచి క్లెన్సర్ అని చెప్పొచ్చు. ఇందులో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. వీటి వల్ల చర్మ రంగు మెరుగ్గా ఉంటుంది. లాక్టిక్ ఆమ్లం ఈ ప్రయోజనాన్ని అందిస్తుంది. పాలు చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.
ఏం చేయాలంటే..
ఈ రెండింటిని కలిపి ప్యాక్‌లా చేయాలంటే ముందుగా కొద్దిగా ఎర్ర కందిపప్పు తీసుకుని పాలలో నానబెట్టాలి. ఓ రెండు గంటల తర్వాత గ్రైండ్ చేయాలి. ఇది ప్యాక్‌లా తయారవుతుంది. దీనిని ముఖానికి అప్లై చేస్తే నల్ల మచ్చలు తగ్గి స్కిన్ ట్యాన్ మెరుగ్గా ఉంటుంది.
పెరుగు.. కొంత మందికి పాలు చర్మానికి సెట్ అవ్వవు. అలాంటివారు పెరుగు, మజ్జిగని కూడా వాడొచ్చు. పెరుగులోనూ బ్లీచింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి కూడా చర్మ రంగు మెరుగ్గా చేసి నల్ల మచ్చలు, ట్యాన్‌ని దూరం చేస్తాయి. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ ట్యాన్‌ని దూరం చేస్తుంది.

# దానిమ్మ తింటే ఈ సమస్యలు దూరం..





చూడగానే ఎర్రగా నోరూరించే పండు దానిమ్మ. ఈ పండుని తినడానికి చాలా మంది ఇష్టపడతారు. పెరుగన్నం, సలాడ్స్, జ్యూస్ వరకూ వీటిని ఎన్నో రకాలుగా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.
దానిమ్మలోని పోషకాలు.. కేలరీలు 234, ప్రోటీన్ 4.7గ్రా, కొవ్వు 3.3 గ్రా, కార్బోహైడ్రేట్స్ 52 గ్రా, ఫైబర్ 11.3 గ్రా, వీటితో పాటు విటమిన్ సి, ఫొలేట్, మెగ్నీషియం, పొటాషియంలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది. తక్కువ కేలరీలు, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఇందులో పీచు, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. దానిమ్మ పండ్లని ఎక్కువగా తీసుకుంటే ఈ పోషకాలన్నీ అందుతాయి.
క్యాన్సర్‌ని తగ్గించే గుణాలు ఈ పండులో క్యాన్సర్‌ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. దానిమ్మ రసం తీసుకుంటే ప్రొస్టేట్ క్యాన్సర్ తగ్గుతుందని చెబుతున్నారు నిపుణులు.
గుండె సమస్యలు దూరం.. ఈ పండు తింటే గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక శారీరక సమస్యల్ని దూరం చేస్తాయి. దానిమ్మలో దీర్ఘకాలిక సమస్యలు దూరమవుతాయి. ఈ పండు తింటే బాడీలో మంట తగ్గుతుంది. దానిమ్మలో పాలీఫెనోలిక్ గుణాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దానిమ్మ పండు మూత్రపిండాల పనితీరుని మెరుగ్గా చేస్తుంది. ఇది కిడ్నీల్లో రాళ్ళ సమస్యని తగ్గిస్తుంది. కిడ్నీలో రాళ్ళ సమస్యని దూరం చేయడంలో ఈ పండు చాలా బాగా పనిచేస్తుంది. దానిమ్మ రసం రక్తంలో ఆక్సలేట్స్, కాల్షియం సాంద్రతని తగ్గిస్తుంది. ఇవి ఎక్కువగా ఉంటే కిడ్నీల్లో రాళ్ళు ఏర్పడతాయి. దానిమ్మలో ఎల్లాజిటానిన్స్ అనే యాక్సిడెంట్స్ శరీరంలోని వాపుని తగ్గిస్తాయి. ఇవి బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీంతో అల్జీమర్స్, పార్కిన్సన్స్ సమస్యలు దూరమవుతాయి. దానిమ్మ తింట జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులో ప్రీబయోటిక్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. అదే విధంగా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఈ పండుని అలానే తినడం చాలా మంచిది. అప్పుడే అందులోని ఫైబర్ అందుతుంది. జ్యూస్ చేస్తే అందులో షుగర్ వేయకుండా ఇవ్వాలి. హైబీపి ఉన్నవారు మెడిసిన్ తీసుకునేవారు డాక్టర్ సలహాతోనే మెడిసిన్ తీసుకోవడం చాలా ముఖ్యం.

# ఎలాంటి బిందీ మంచిదంటే..



బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు.
బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది.
రౌండ్ ఫేస్ కోసం.. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి.
డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి.
చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది.
కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# పెదవులు పగిలాయా..

శీతాకాలంలో ఎంత కేర్ తీసుకున్నా పెదవులు పగులుతూ ఉంటాయి. వాతావరణం చల్లగా ఉండటం, చలిగాలుల కారణంగా పెదవులు పొడిబారి..









పగులుతుంటాయి. విటమిన్ లోపం, శరీరంలోని తేమ శాతం తగ్గడం, పొగతాగడం, అలాగే పెదవులను తరచూ నాలుకతో తడి చేసుకుంటూ ఉండటం వల్ల కూడా పెదాలు పగులుతాయి. పగిలిన పెదవులు తిరిగి మృదువుగా మారాలంటే.. కొన్ని ఇంటి చిట్కాలు సహాయపడతాయి.
కలబంద రాయండి.. పగిలిన పెదవులు తిరిగి మృదువుగా మారడానికి కలబంద ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీ పెదవులు పగిలితే.. కలబంద గుజ్జును పెదవులకు అప్లై చేయండి. దీనిలోని పాలీశీకరైడ్లు.. గాయాన్ని నయం చేస్తాయి. కలబంద గుజ్జును పెదాలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాతా.. నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా రోజూ చేస్తే.. పెదవులు మృదువుగా మారతాయి.
వెన్నతో.. పెదాల పగుళ్లకు వెన్నను మించిన పరిష్కారం లేదు. సమస్య తగ్గడంతో పాటు...అధరాలు లేత గులాబీ రంగులో మెరిసిపోతాయి. చెంచా వెన్నకు చిటికెడు పంచదార యాడ్ చేసి సున్నితంగా స్క్రబ్ చేయాలి. ఇలా కాసేపు చేస్తే... రక్తప్రసరణ సక్రమంగా జరిగి పెదాలు కాంతిమంతంగా కనిపిస్తాయి. పగుళ్ల తగ్గేవరకు.. ఇలా వెన్న అప్లై చేస్తూ ఉండండి.
తేనె.. మీ పెదవులు పగిలితే.. తేనె మంచి మెడిసిన్‌లా పనిచేస్తుంది. రెండు చుక్కల తేనె తీసుకొని పెదాలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇందులోని యాంటీమైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పగుళ్లు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేస్తాయి.
కొబ్బరి నూనె..
దీన్ని రోజూ పెదాలకు రాస్తూ ఉంటే మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్‌ఫెక్షన్‌లను నివారించి, పగుళ్ల నుంచి రక్షిస్తుంది.
నువ్వులు నూనె.. నువ్వుల నూనెను కాస్త వేళ్లకు అద్దుకుని పెదాలకు రాసి, మృదువుగా మర్దన చేయండి. కాస్త జిడ్డుగా అనిపించినా కాసేపటికి పెదాలకు తగిన తేమ అంది.. సమస్య దూరమవుతుంది.

# కడుపునొప్పితో బాధపడుతున్నారా..




పిల్లలకి కడుపు నొప్పి సాధారణం. అలాంటప్పుడు కంగారు పడక కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే సమస్య తగ్గుతుంది. అవేంటో తెలుసుకోండి.
పిల్లలకి ఏదైనా సమస్యలు వస్తే తట్టుకోలేరు. అదే సమస్యని బయటికి చెప్పుకోలేరు. పిల్లలకి ఎక్కువగా కడుపు నొప్పి వస్తుంది. దీనికి చాలా కారణాలు ఉంటాయి. అజీర్ణం వంటి సమస్యల కారణంగా కడుపు నొప్పి, జీర్ణ సమస్యలు వస్తాయి.
వాము.. కడుపునొప్పిని తగ్గించడంలో వాము కూడా చాలా మంచిది. టీ స్పూన్‌లో సగం పరిమాణంలో వాము తీసుకుని గ్లాసు నీటిలో మరిగించి తాగించండి. లేదా పొడి చేసి అంతే పరిమాణంలో మజ్జిగలో కలిపి ఇవ్వాలి.
అల్లం.. కడుపునొప్పిని దూరం చేయడంలో అల్లం బాగా పనిచేస్తుంది. చాలా మంది నిమ్మరసంతో అల్లాన్ని కలిపి తాగుతారు. అయితే, పిల్లలకి నిమ్మరసం అంత మంచిది కాదు. కాబట్టి, అల్లాన్ని మెత్తగా పేస్టు చేసి దానిని ఉండలుగా చేసి మింగేలా చూడండి. లేదా రసాన్ని తీసి కొంచెం తేనెతో కలిపి పిల్లలకి ఇవ్వొచ్చు. దీనివల్ల కడుపు నొప్పి తగ్గుతుంది. అల్లం తీసుకునేటప్పుడు అతిగా ఇవ్వకూడదు. గుండెల్లో మంట వస్తుంది.
జాజికాయ.. జాజికాయలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా జీర్న సమస్యల్ని దూరం చేయడంలో జాజికాయ హెల్ప్ చేస్తుంది. జాజికాయని వేయించి మెత్తగా పొడిచేసి కొద్ది పరిమాణంలో పిల్లలకి తేనెతో కలిపి ఇస్తే జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇలా చేస్తే పిల్లలకి విరోచనాలు, త్రేన్పులు, కడుపులో సమస్యలు దూరమవుతాయి. తేనెలో నానబెట్టిన జాజికాయ గుజ్జుని పిల్లలకి పట్టొచ్చు. తేనె వద్దనుకుంటే గోరువెచ్చని నీటిలో కలిపి ఇవ్వొచ్చు.
ఇంగువ.. ఇంగువ కూడా జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, కడుపు నొప్పి ఉంటే ఈ పొడిని వేడి నీటిలో కలిపి పిల్లల బొడ్డు చుట్టూ రాయాలి. ఇలా చేస్తే కడుపు నొప్పి తగ్గుతుంది.
ఇవి కూడా.. కొన్ని సార్లు ఆహారం పడకపోయినా కూడా జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే, త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని పిల్లలకి ఇవ్వాలి. పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. అదే విధంగా, నీరు త్రాగడం, సరైన ఆహారం ఇవ్వాలి. ఇవి చేసినా కడుపునొప్పి తగ్గకపోతే వెంటనే డాక్టర్స్‌ని కలవాలి.

# మొటిమల మచ్చలు తగ్గట్లేదా..



చాలా మందికి మొటిమలు వస్తాయి. అవి వచ్చి తగ్గాక మచ్చలు పడుతుంటాయి. ఇవి అంత త్వరగా తగ్గవు. వీటిని తగ్గించే కొన్ని టిప్స్ గురించి తెలుసుకోండి. చర్మంలో సెబమ్ ఎక్కువగా రావడం వల్ల ముఖంపై మొటిమలు వస్తాయి. ఇవి వచ్చి తగ్గాక మచ్చలు మాత్రం ఓ పట్టాన పోవు. ఇవి నల్లగా మారి హైపర్ పిగ్మెంటేషన్‌గా మారతాయి. వీటిని తగ్గించేందుకు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.
దోసరసం.. కీరదోసలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. చర్మాన్ని మృదువుగా చేసి పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. ఇందుకోసం దోస రసాన్ని దూది సాయంతో మొటిమలు, మచ్చలపై రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.
కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె చర్మానికి సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇది సమస్యల్ని తగ్గిస్తుంది. మచ్చలు పోయేలా చేస్తుంది. ఇందుకోసం మచ్చలపై కొబ్బరి నూనె రాసి రాత్రంతా అలానే ఉంచి ఉదయాన్నే క్లీన్ చేయాలి.
పసుపు.. పసుపులో కూడా యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉన్నాయి. ఈ పసుపుని చర్మంపై అప్లై చేస్తే మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.
తేనె.. ఇది చర్మంపై నేచురల్ మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. దీనిని చర్మంపై అప్లై చేస్తే మొటిమల మచ్చలు తగ్గిపోతాయి. క్లీన్ చేసిన ముఖాన్ని తుడిచి మచ్చలపై తేనె రాయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే మచ్చల్ని తగ్గించుకోవచ్చు.
నిమ్మరసం.. నిమ్మరసంలో సహజ బ్లీచింగ్ గుణాలు ఉన్నాయి. కాబట్టి, ఇది మొండి మచ్చల్ని తగ్గిస్తుంది. సగం చెక్క నుంచి తీసిన నిమ్మరసాన్ని తీసి ఏదైనా ప్యాక్‌లా కలిపి అప్లై చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు చల్లని నీటితో క్లీన్ చేయాలి.
అలోవెరా జెల్... అలోవెరా జెల్ ఎన్నో వైద్య లక్షణాలను కలిగి ఉంది. ఇవి చర్మ మంటను తగ్గిస్తాయి. మొటిమలు, మచ్చల్ని తగ్గిస్తాయి. అలోవెరా జెల్ మొటిమలపై రాసి అరగంట ఉంచి చల్లని నీటితో క్లీన్ చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే మొటిమల మచ్చలు తగ్గుతాయి.

# బ్యాంక్ బంపర్ ఆఫర్..

## అన్నింటికంటే ఎక్కువగా 9.25 శాతం వడ్డీ..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. కొంత కాలంగా ఎన్నో స్పెషల్ స్కీమ్స్ తెస్తూ వీటిపై సాధారణ డిపాజిట్ల కంటే కూడా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. మరి ఇప్పుడు ఒక బ్యాంకు ఇతర చాలా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇంకా ఎక్కువ వడ్డీ వస్తోంది. దీంట్లో ఇప్పుడు రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను వరుసగా పెంచుకుంటూ పోయిన నేపథ్యంలో బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను పెంచి ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతూ కస్టమర్లకు ఉపశమనం కల్పిస్తున్నాయి. 2022 మార్చి నుంచి చూస్తే గతేడాది మే వరకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచి 6.50 శాతానికి చేర్చింది. ఈ క్రమంలోనే బ్యాంకులు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందిస్తూ వస్తున్నాయి. కొన్ని బ్యాంకులేమో స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్ కూడా ప్రారంభించి ఇంకా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. ఇప్పుడు ఒక బ్యాంకు డిపాజిట్లపై అన్నింటికంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ అందిస్తోంది. గరిష్టంగా 9.25 శాతం వడ్డీ ఇస్తుండటం విశేషం. ఈ బ్యాంకు గురించి తెలుసుకుందాం. అదే సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్. రూ. 2 కోట్లకు లోబడిన డిపాజిట్లపై ఈ బ్యాంకులో వడ్డీ రేట్లు ఇప్పుడు చూద్దాం. 2024, మార్చి 1 నుంచి ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు కనిష్టంగా 4 శాతం నుంచి గరిష్టంగా 9.01 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 4.50 శాతం నుంచి అత్యధికంగా 9.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-14 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు ఈ బ్యాంకులో 4 శాతం వడ్డీ వస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.50 శాతం వడ్డీ వస్తోంది. సాధారణంగానే ప్రతి డిపాజిట్‌పైనా సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఆఫర్ చేస్తోందీ బ్యాంకు. 15-45 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు 4.25 శాతం, 46-90 రోజుల పై 4.50 శాతం, 91 రోజుల నుంచి 6 నెలల డిపాజిట్లపై 5 శాతం, 6 నెలల నెలల నుంచి 9 నెలల ఎఫ్‌డీపై 5.50 శాతం వడ్డీ అందుతోంది. 9 నెలల నుంచి ఏడాది లోపు వ్యవధి డిపాజిట్లపై ఈ బ్యాంకులో 6 శాతం వడ్డీ అందుతుండగా.. ఏడాది టెన్యూర్ ఎఫ్‌డీపై 6.85 శాతం వడ్డీ అందుతోంది. ఏడాది నుంచి 15 నెలల ఎఫ్‌డీపై 8.25 శాతం వడ్డీ వస్తోంది. 15 నెలల నుంచి రెండేళ్ల ఎఫ్‌డీపై 8.50 శాతం, రెండేళ్ల నుంచి రెండేళ్ల ఒక రోజు పై 8.60 శాతం వడ్డీ వస్తుండగా.. రెండేళ్ల 2 రోజుల డిపాజిట్‌పై 8.65 శాతం వడ్డీ వస్తుంది. ఇక అత్యధికంగా రెండు సంవత్సరాల ఒక నెల అంటే 25 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ బ్యాంకు ఎక్కువగా జనరల్ సిటిజెన్స్‌కు 9.01 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ వస్తుంది. ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.

**ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.**

# 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్.. ఈ 2 బ్యాంకుల్లో 7.25 శాతం వడ్డీ..

మీరు నెల నెలా చిన్న మొత్తాల్లో డబ్బులు పొదుపు చేయాలనుకుంటున్నారా? బ్యాంక్ ఆఫ్ బరోడా సహా మరో బ్యాంకు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్ స్కీమ్ పై గరిష్ఠ వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. మరి ఇందులో నెలకు రూ. 5 వేలు కడితే మెచ్యూరిటీ తర్వాత ఎంతొస్తుంది? ఓసారి తెలుసుకుందాం. మన దేశంలో సంప్రదాయ పెట్టుబడి మార్గాల్లో నెల నెలా డబ్బులు పొందుపు చేసుకునేందుకు అవకాశం కల్పించే రికరింగ్ డిపాజిట్లు మంచి ప్రజాదరణ పొందాయి. దాదాపు అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. తమకు నచ్చిన విధంగా ఇందులో నెల నెల డబ్బులు జమ చేసుకోవచ్చు. మెచ్యూరిటీ తర్వాత ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునేం దుకు ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. అయితే, మంచి వడ్డీ రేటు కల్పించే బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం ద్వారా అదనపు ప్రయోజనం పొందవచ్చు. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. సాధారణంగా ఆర్‌డీ డిపాజిట్ టెన్యూర్లు ఏడాది నుంచి 10 ఏళ్ల వరకు ఉంటాయి. నెల నెల స్థిరమైన నగదు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇందులో వచ్చే వడ్డీ పై ట్యాక్స్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఈ వడ్డీ ఆదాయం అనేది మీ పన్ను ఆదాయానికి జమ చేయడం జరుగుతుంది. దీని ప్రకారం మీ పన్ను శ్లాబులు నిర్ణయిస్తారు. అయితే, ప్రస్తుతం బ్యాంకులు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్లపై 6.25 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్‌పై గరిష్ఠందా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. దీని ప్రకారం నెలకు రూ.5 వేల చొప్పున జమ చేసుకుంటూ వెళ్తే 7.25 శాతం వడ్డీ రేటుతో.. 3 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత చేతికి



రూ.2,01,474 వరకు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, మీరు జమ చేసే డబ్బుల ఆధారంగానే మీకు వచ్చే రాబడి అనేది ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఎక్కువ మొత్తంలో జమ చేస్తే పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడుతుంది. మరోవైపు.. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ కలిగిన రికరింగ్ డిపాజిట్ ఖాతాలపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. మీరు యాక్సిస్ బ్యాంకులో 3 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుని నెల నెలా రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేసినట్లయితే.. మీకు మెచ్యూరిటీ తర్వాత 7.10 శాతం వడ్డీ రేటుతో మొత్తం కార్పస్ రూ.2,01,002 అందుతాయి. అలాగే మరో ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ గల ఆర్‌డీ ఖాతాపై 7 శాతం వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ఈ మూడు బ్యాంకుల్లో మీరు నెలకు రూ.5 వేల చొప్పున రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత మీ చేతికి రూ.2,00,688 వరకు అంతే అవకాశం ఉంది.

# సుకన్య సమృద్ధి, సహా ఈ స్కీమ్ 100 శాతం ట్యాక్స్ ఫ్రీ..

మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆదా చేసుకోవాలని భావిస్తున్నారా? అయితే, ఇది మీకోసమే. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సహా మరో పథకం పూర్తిగా 100 శాతం ట్యాక్స్ ఫ్రీ. అంటే మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టక్కర్లేదు. వీటికి స్టేటస్ కల్పించింది కేంద్ర ప్రభుత్వం. 3 రకాలుగా ఏ విధంగా బెనిఫిట్స్ ఉంటాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ప్రస్తుత ఆర్థిక ఏడాదికి సంబంధించి పన్ను ఆదా పెట్టుబడులు చేసేందుకు మార్చి 31, 2024 వరకు మాత్రమే అవకాశం ఉంది. పాత పన్ను విధానంలోనే కొనసాగాలను భావిస్తున్న వారికి ఇది చాలా కీలకమైన అంశంగా చెప్పవచ్చు. పాత పన్ను విధానం ఎంచుకున్న వారు పన్ను ఆదా పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. వాటి ద్వారా ట్యాక్స్ ఆదా చేసుకోవచ్చు. అయితే, ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా రకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. అయితే, అన్నింటిలో పూర్తి స్థాయిలో పన్ను ఆదా చేసుకోవడం అనేది కుదరదు. పెట్టుబడులు ప్రారంభించినప్పుడు మినహాయింపులు లభించినా వాటిపై వచ్చే వడ్డీ ఆదాయం, మెచ్యూరిటీ అమౌంట్ పై ట్యాక్స్ కట్టాల్సి రావచ్చు. అలాగే పెట్టుబడి పెట్టే పథకాల్లోని లాక్ ఇన్ పీరియడ్, ప్రీ మెచ్యూర్ విత్



డ్రా రూల్స్, వడ్డీపై పన్ను, మెచ్యూరిటీ అమౌంట్ వంటివి చూసుకోవాల్సి ఉంటుంది. పన్ను పరిధిలోకి వచ్చే రిటర్న్ మీ ఆదాయంతో కలిసి అధిక పన్ను శ్లాబుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో ట్యాక్స్ ఫ్రీ పెట్టుబడులు చేయడం మంచిది. 100 శాతం ట్యాక్స్ ఫ్రీ అందిస్తున్న 3 పథకాలు అందుబాటు లో ఉన్నాయి. వీటికి స్టేటస్ కల్పిస్తోంది కేంద్ర సర్కార్. అంటే పెట్టిన పెట్టుబడి, దానిపై వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ మూడింటికి ఎలాంటి ట్యాక్స్ అనేది ఉండదు. పూర్తిగా ట్యాక్స్ ఫ్రీ. అంటే వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టాల్సిన పని లేదు. అవే సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్. వాటి గురించి మనం తెలుసు కుందాం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొంద వచ్చు. అలాగే ఈ స్కీమ్ కేటగిరీ లోకి వస్తుంది. దీంతో ఇన్వెస్టర్ తమ పెట్టుబడి అమౌంట్ పై ట్యాక్స్ క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే పెట్టుబడిపై వచ్చే వడ్డీ ఆదాయంపై ఎలాంటి ట్యాక్స్ ఉండదు. దీంతో పాటు మెచ్యూరిటీపైనా ట్యాక్స్ అనేది వర్తించదు. అలాగే కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి రిస్క్ అనేది ఉండదు. ప్రస్తుతం ఈ స్కీమ్ లో 7.1 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది కేంద్రం. దీర్ఘకాలంలో ఈ స్కీమ్ ద్వారా కోటికిపైగా జమ చేసుకునే వీలుంటుంది. ఇందులో గరిష్ఠంగా ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. బేటీ బచావో, బేటీ పడావో స్కీమ్ లో భాగంగా ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. 10 ఏళ్లలోపు బాలికల పేరుపై ఈ ఖాతా తెరవవచ్చు. ఇందులో ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం ఇందులో వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. దీని లాకిన్ పీరియడ్ 21 ఏళ్లుగా ఉంటుంది. అంటే కుమార్తె పెళ్లి నాటికి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే వీలుంటుంది. ఈ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంది. పెట్టు బడిపై పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ పైనా ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఉద్యోగులు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ సిస్టమ్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. తమ నెలవారి వేతనం నుంచి 12 శాతం చొప్పున ఈపీఎఫ్ లో జమ చేయాలి. అంతే సమానంగా కంపెనీలు సైతం ఈపీఎఫ్ కు జమ చేస్తాయి. ఉద్యోగి కంట్రిబ్యూ షన్ అనేది సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తుంది. అంటే గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపు పొందవచ్చు. అలాగే ఈపీఎఫ్ కి ఎక్కువ కంట్రిబ్యూట్ చేయాలను కుంటే వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ ఎంచు కోవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఉద్యోగి రిటైర్మెంట్ వరకు లాకిన్ పీరియడ్ అనేది ఉంటుంది. ఈపీఎఫ్ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంటుంది. అయితే, 2021-22 ఆర్థిక ఏడాది నుంచి కొత్త రూల్స్ అమలులోకి వచ్చాయి. ఒక ఏడాదిలో ఈపీఎఫ్, వీపీఎఫ్ కి చేసే కంట్రిబ్యూషన్ రూ.2.5 లక్షలు దాటితే దానిపై వచ్చే వడ్డీకి ట్యాక్స్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. మరోవైపు.. 2020-21 నుంచి ఈపీఎఫ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్, సూపర్ యాన్యువేషన్ ఫండ్స్ వార్షిక ఫండ్ రూ.7.5 లక్షలు దాటితే వడ్డీపై ట్యాక్స్ పడుతుంది.

# అడపాదడపా ఉపవాసంతో గుండెపోటు మరణాల ముప్పు!




ఉపవాసం ఆరోగ్యానికి మంచిందని, ముఖ్యంగా బరువు తగ్గడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అంటారు. బరువు తగ్గించేందుకు చేసే ఉపవాసం ప్రతీ రోజూ 8 గంటల విరామ వ్యవధితో 16 గంటల పాటు ఉపవాసం చేస్తుంటారు. రాత్రి 8 నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎటువంటి ఆహారం తీసుకోరు. ప్రస్తుతం ఈ విధానం చాలా పాపులర్ అయ్యింది. ఈ అడపాదడపా ఫాస్టింగ్ వల్ల ముప్పు ఉందని చెబుతోంది. బరువు తగ్గడానికి అనుసరించే అడపాదడపా ఉపవాసం సురక్షితమేనా? అంటే కాదని అంటోంది తాజా అధ్యయనం ఒకటి. భోజన సమయాలను రోజుకు కేవలం ఎనిమిది గంటల వ్యవధికి పరిమితం చేయడం వల్ల గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం 91% పెరుగుతుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం పేర్కొంది. సోమవారం ప్రచురించిన అధ్యయన ఫలితాల ప్రకారం.. శాస్త్రవేత్తలు స్టడీ ప్రోటోకాల్ వివరాల గురించి ఊహాగానాలు చేశారు. నివేదిక విడుదలకు విడుదలకు ముందు ఇతర నిపుణులను సమీక్షించినట్లు ఏహెచ్‌ఏ పేర్కొంది. బరువు తగ్గడానికి ఉద్దేశించిన జీవనశైలిలో అడపాదడపా ఉపవాసం ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. కొత్త తరం ఔషధాలు సైతం బరువు తగ్గడానికి సహకరిస్తాయనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఉపవాసం గుండెపోటు మరణాలకు దారితీస్తుందనే అధ్యయన నివేదికపై కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాలపరిమితితో కూడిన ఆహారం క్యాలరీలను తగ్గించే సాధనంగా ప్రసిద్ధి చెందింది అని యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లోని హ్యూమన్ మెటబాలిజం ఎమెరిటస్ ప్రొఫెసర్ కీత్ ఫ్రాయిన్ తెలిపారు. 'ఈ విధానం ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.. కానీ ఈ ఫలితాలు చాలా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు' అని వ్యాఖ్యానించారు. షాంఘై జియావో టోంగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన విక్టర్ జాంగ్ నేతృత్వంలోని పరిశోధకులు.. అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌కు చెందిన నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వేలో పాల్గొన్న సుమారు 20,000 మంది డేటాను విశ్లేషించారు. ఈ అధ్యయనం 2003 నుంచి 2019 వరకు మరణాల డేటా, సర్వేలోని అంశాలకు సమాధానాలను పరిశీలించింది. రెండు రోజుల కిందట ఏం తిన్నారనేది తెలుసుకోడానికి ప్రశ్నావళిలో భాగం చేశారు. అయితే, ఇందులో లోపాలకు అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అధ్యయనంలో పాల్గొన్నవారిలో సగం మంది పురుషులు కాగా.. వారి సగటు వయస్సు 48 ఏళ్లు. 'అడపాదడపా ఉపవాసాన్ని ఎంతకాలం కొనసాగించారనేది స్పష్టంగా తెలియలేదు.. అయినప్పటికీ వారు దానిని అనుసరించారని పరిశోధకులు భావించారు' జాంగ్ తెలిపారు. 'ఉపవాసం పాటించినవారిలో అధిక బీఎంఐ, ఆహార అభద్రత కలిగిన యువకులే ఎక్కువగా ఉన్నారు... స్వీయ నివేదికల ఆధారంగా వారికి రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తక్కువగా ఉంది... డేటా విశ్లేషణలో అన్ని అంశాలను మేము నియంత్రించాం.. అయితే ఆహారం తీసుకునే వ్యవధిని 8 గంటలకు పరిమితం చేయడం, గుండెపోటు మరణాల మధ్య సానుకూల సంబంధం ఉంది' అని జాంగ్ చెప్పారు.

# ఒకేసారి రెండు వైమానిక దాడులు చేపట్టిన పాకిస్థాన్..

పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఒకేసారి 2 ప్రాంతాల్లో ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించింది. పాకిస్థాన్ భూభాగంలో జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా ఈ ఎయిర్ స్ట్రైక్స్‌కు దిగింది. ఈ ఘటనలో మహిళలు, చిన్నారులు 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పాక్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. ఈ క్రమంలోనే పాక్ వైమానిక దాడులకు దిగడం గమనార్హం. తాలిబన్ల ఆక్రమణలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ విరుచుకుపడింది. వైమానిక దాడులతో ఆఫ్ఘన్ భూభాగాన్ని వణికించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై ఎయిర్ స్ట్రైక్స్ చేసిన పాక్.. మొత్తం 8 మందిని బలి తీసుకుంది. ఇందులో ఐదుగురు మహిళలు కాగా.. మరో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల విషయాన్ని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తమ భూభాగంలోకి చొచ్చుకువచ్చి దాడులు చేయడాన్ని.. తమ దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండించింది. అయితే గత కొన్ని రోజులుగా పాకిస్థాన్‌లో జరుగుతున్న ఆత్మాహుతి దాడులకు ప్రతీకారంగానే ఆఫ్ఘనిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు పాకిస్థాన్ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులకు తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తోందనే కారణంతో అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ సోమవారం ఈ వైమానిక దాడులు చేసింది. మొత్తం రెండు దాడుల్లో ముగ్గురు పిల్లలు సహా ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్యను తాలిబన్ ప్రతినిధి జబియుల్లా ముజాహిద్ ఖండిస్తూ.. తమ దేశ సార్వభౌమత్వాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇస్లామిక్ ఎమరేట్ ఆఫ్ అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం విషయంలో ఏమాత్రం రాజీ పడదని.. పాకిస్థాన్ స్వదేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయలేక తమను నిందించడం కరెక్ట్ కాదని జబియుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. పాక్ ప్రభుత్వంలోనే అసమర్థత నెలకొందని.. ఇలాంటి వైమానిక దాడులకు తీవ్ర పరిణామాలు ఉంటాయని.. వాటిని అదుపుచేయడం పాక్ వల్ల కాదని జబియుల్లా ముజాహిద్ హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తూర్పు ప్రావిన్స్‌లోని ఖోస్ట్, పాక్టిక ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పాకిస్థాన్ రెండు ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఇక ఇప్పటికే పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. తాజాగా పాక్ వైమానిక దాడులు చేయడం రెండు దేశాల మధ్య మరింత తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అయితే ఈ ఎయిర్ స్ట్రైక్స్‌పై ఇప్పటివరకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. మూడు రోజుల క్రితం పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో భారీ ఆత్మాహుతి దాడి చోటు చేసుకుంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ఏడుగురు సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ఆ భద్రతా సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించిన సందర్భంగా పాక్ అధ్యక్షుడు ఆసీఫ్ అలీ జర్దారీ స్పందించారు. ఈ ఆత్మాహుతి దాడిలో అమరులైన తమ దేశ వీరుల త్యాగాలు వృథాగా పోవని.. ఖచ్చితంగా ప్రతీకారం ఉంటుందని ఆసీఫ్ అలీ జర్దారీ ప్రతిజ్ఞ చేశారు. టీటీపీ ఉగ్రవాదులే ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు పాక్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఈ టీటీపీ ఉగ్రవాద సంస్థను ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచే నడిపిస్తున్నారని పాక్ భావిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడింది.

# పతంజలి ప్రకటనలపై సుప్రీంకోర్టు సీరియస్.. బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసు

కరోనా కట్టడిలో ఆధునిక వైద్యం విఫలమైందని, అదో పనికిమాలిందంటూ యోగా గురు రాందేవ్ మూడేళ్ల కిందట చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయితే, ఆధునిక వైద్యంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు రూ.1,000 కోట్ల పరువు నష్టం చెల్లించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అల్లోపతిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఆయనపై కేసు దాఖలు చేయగా.. ప్రస్తుతం సుప్రీంకోర్టు దీనిపై విచారణ సాగిస్తుంది. ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్‌కి చెందిన పతంజలి సంస్థ వ్యాపార ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొంటూ బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసింది. న్యాయస్థానం ముందు విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. పతంజలి ఆయుర్వేదం, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణన్ ధిక్కార చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయనందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొంది. యోగా గురువు రాందేవ్, బాలకృష్ణన్‌లు తమ ముందు హాజరుకావాలని, కంపెనీ ఉత్పత్తుల ప్రకటనలు, వాటి ఔషధ ప్రభావానికి సంబంధించిన ధిక్కార చర్యలపై స్పందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వ్యాక్సినేషన్ డ్రైవ్, ఆధునిక ఔషధాలకు వ్యతిరేకంగా రామ్‌దేవ్ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పతంజలి వ్యవస్థాపకుడిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నవంబర్ 2023లో పతంజలి ఆయుర్వేద్ తన ప్రకటనలలో 'తప్పుడు' వాదనలు చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. అటువంటి పద్ధతులను ఆశ్రయించినందుకు ఆ సంస్థకు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. 'పతంజలి ఆయుర్వేదం అన్ని తప్పుడు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు తక్షణమే నిలిపివేయాలి.. ఈ కోర్టు అటువంటి ఉల్లంఘనలను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది.. ఒక నిర్దిష్టమైన వ్యాధిని నయం చేయగలదని తప్పుడు ప్రకటన చేసిన ప్రతి ఉత్పత్తిపై రూ. 1 కోటి వరకు జరిమానా విధించడాన్ని పరిశీలిస్తాం' అని ధర్మాసనం తేల్చిచెప్పింది. కాగా, కరోనా వైరస్ కట్టడిలో ఆధునిక వైద్యం



విఫలమైందని, అదో పనికిమాలిందంటూ బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. ఐఎంఏ సైతం ఆయనపై రూ.1,000 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, వివరణ ఇచ్చారు.. తాను ఉద్దేశపూర్వకంగా అలా అనలేదు, వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌ను చదివి వినిపించానని తప్పించుకునే ప్రయత్నం చేశారు.

# ప్రపంచంలోనే పొడవైన దోశ ఇది..

దోశలతో దక్షిణ భారతీయులకు విడదీయరాని అనుబంధం ఉంది. ముఖ్యంగా తెలుగు వారికి మరింత ఇష్టమైన అల్పాహారం ఇది. దోశ అంటే గుండ్రని ఆకారం ఉంటుంది. కానీ, ఓ హోటల్ ఏకంగా 100 అడుగుల కంటే ఎక్కువ దోశను తయారుచేసింది. భారతీయులు ముఖ్యంగా దక్షిణాది అల్పాహారంలో దోశకు ప్రత్యేక స్థానం ఉంది. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. వీటిల్లో పేపర్ దోశ నుంచి పన్నీర్ దోశ ఇలా 100 వరకూ వైరైటీలు ఉన్నాయి. పెనంపై నెయ్యి వేసి కాల్చిన దోశను పల్లీ చట్నీ లేదా కొబ్బరి చట్నీతో తింటే ఆహా ఆ రుచి అమోఘం. ఇదిలా ఉండగా, ఓ హోటల్ భారీ దోశను తయారుచేయగా.. దానికి గిన్నిస్ రికార్డుల్లో చోటుదక్కింది. బెంగళూరులోని ప్రముఖ సంస్థ ఎంటీఆర్ ఫుడ్స్ 123 అడుగుల పొడవైన అతిభారీ దోశను తయారుచేసింది. తమ సంస్థ ఏర్పడి 100 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ భారీ దోశను రూపొందించడం విశేషం. మొత్తం 75 మంది చెఫ్‌లు ఈ దోశ తయారీలో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ ప్రపంచంలోనే అతి పెద్ద దోశ పొడవు 54 అడుగులు. ప్రస్తుతం ఎంటీఆర్ దానికి రెట్టింపులో దోశను తయారు చేసింది. ఈ దోశ తయారీకి చెఫ్ రెగి మాథ్యూ నాయకత్వం వహించారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒక చారిత్రాత్మక మైలురాయిని ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉంది.. 123.03 అడుగుల పొడవైన దోశను తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ సాధించి 100వ వార్షికోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటున్నాం! మార్చి 15, 2024న బెంగళూరులోని ఎంటీఆర్ ఫ్యాక్టరీలో ఈ స్మారక విజయం జరిగింది.. దోశ తయారీలో పాల్గొన్న ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ధన్యావాదాలు.. రుచి, రికార్డులను బద్దలుకొట్టిన శతాబ్దపు సంప్రదాయం ఇది' అని క్యాప్షన్ పెట్టాడు.

# 'కాంతార 1' కోసం ప్రభాస్..



కన్నడ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ ' కాంతార చాప్టర్ 1 '. ఇది 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. పేరుకి కన్నడ మూవీ అయినప్పటికీ తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లోనూ మంచి క్రేజ్ ఉంది. కాంతార బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడంతో, ఇప్పుడు దాని ప్రీక్వెల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దసరా కానుకగా థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ లో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా భాగం అవుతున్నారు.

'కాంతార 1' సినిమా అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇందులో భాగంగా ట్రైలర్ లాంచ్ కు డేట్ ఫిక్స్ చేశారు. అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ మూవీ ట్రైలర్ ను సెప్టెంబర్ 22న రిలీజ్ చేయనున్నారు. హిందీ ట్రైలర్ ను హృతిక్ రోషన్.. తమిళ్ వెర్షన్ ను శివ కార్తికేయన్.. మలయాళ ట్రైలర్ ను పృథ్వీరాజ్ సుకుమారన్ చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. తెలుగు ట్రైలర్ ను ప్రభాస్ రిలీజ్ చేస్తారని ప్రకటించారు. "ఒక లెజెండ్ గర్జన రెబల్ స్టార్ శక్తితో కలిసినప్పుడు.. 'కాంతార చాప్టర్ 1' తెలుగు ట్రైలర్‌ను లెజెండరీ రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ గర్జన ప్రతిధ్వనిస్తుంది. వేచి చూస్తూ ఉండండి" అని చిత్ర బృందం పోస్ట్ పెట్టింది.




# మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్..



భారతీయ సినీ రంగంలో అత్యున్నత గౌరవంగా భావించే పురస్కారం 'దాదాసాహెబ్ ఫాల్కే'. 2023 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్‌కు ప్రకటించింది. నాలుగున్నర దశాబ్దాలుగా భారతీయ చిత్ర పరిశ్రమలకు ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. భారతీయ చలన చిత్రరంగానికి మోహన్‌లాల్ ఆదర్శవంతమైన సేవలను అందించారని.. ఆయన అద్భుతమైన ప్రతిభ, కృషి, పట్టుదల సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కేంద్ర సమాచార శాఖ కొనిడియాడింది. సెప్టెంబరు 23న ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపింది. "దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు, శ్రీ మోహన్‌లాల్‌కు ప్రతిష్టాత్మకమైన 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు-2023'ని ప్రదానం చేయనున్నట్లు భారత ప్రభుత్వం సంతోషంగా ప్రకటిస్తోంది. మోహన్‌లాల్ అద్భుతమైన సినీ ప్రయాణం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతీయ సినిమాకు ఆయన చేసిన అద్భుతమైన కృషికి గాను దిగ్గజ నటుడు, దర్శకుడు, నిర్మాతను సత్కరించబోతున్నాం. ఆయన అసమాన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, అవిశ్రాంత కృషి ఇండియన్ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ప్రమాణాన్ని నెలకొల్పాయి. సెప్టెంబర్ 23న జరిగే 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నాం" అని పేర్కొన్నారు.

# 'ఇడ్లీ కొట్టు' సెంటిమెంట్..



'రాయన్', 'కుబేర' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లు అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్.. ఇప్పుడు 'ఇడ్లీ కడై' అనే చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యారు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నిత్యా మేనన్ హీరోయిన్ గా నటించారు. 'తిరు' తర్వాత వీరిద్దరూ కలిసి నటించిన చిత్రమిది. అరుణ్ విజయ్, సత్యరాజ్, షాలినీ పాండే, సముద్రఖని, రాజ్ కిరణ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దసరా కానుకగా అక్టోబర్ 1న విడుదల కానుంది. 'ఇడ్లీ కొట్టు' పేరుతో తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ట్రైలర్ ను లాంచ్ చేశారు. టైటిల్ కు తగ్గట్టుగానే ఇడ్లీ కొట్టు చుట్టూ అల్లుకున్న ఎమోషనల్ స్టోరీతో ఈ సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. ఈ ట్రైలర్ మీరూ చూసేయండి.

# ఉంటామో పోతామో అర్థం కావట్లే



పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సినిమా మరో ఐదు రోజుల్లో థియేటర్లలోకి రాబోతోంది. ఇప్పటికే తెలంగాణాలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఆన్ లైన్ లో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఇలా ఓపెన్ చేశారో లేదో అలా సోల్డ్ అవుట్ అయిపోతున్నాయి. ఈ చిత్రంపై అంచనాలు ఏ స్థాయిలో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెండు తెలుగు రాష్ట్రాల సినీ అభిమానులు ఓజీ ఫీవర్‌తో ఊగిపోతున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మాత్రమే కాదు, సెలబ్రిటీలు కూడా ఈ సినిమా కోసం ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ తాజాగా ఈ మూవీపై ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. సినిమా విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అయితే అప్పటి వరకూ ఆగలేకపోతున్నానని సిద్ధు జొన్నలగడ్డ ఎక్స్ లో ట్వీట్ చేశారు. "ఓజీ హైప్‌కి హెల్త్ అప్‌సెట్ అయ్యేలా ఉంది. 25వ తేదీ వరకూ మేము ఉంటామో పోతామో అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలా ఉంటే 25 తర్వాత పరిస్థితి ఏంటో. పవన్ కళ్యాణ్ గారు, యే పవన్ నహీ.. ఆంధీ హై" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోస్టర్ షేర్ చేస్తూ, చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ఇండస్ట్రీ జనాలు సైతం ఈ సినిమా కోసం ఎంతగా ఎదురు చేస్తున్నారనేది ఈ పోస్ట్ చూస్తే అర్థమవుతోంది.

సోషల్ మీడియాలో పెద్దగా యాక్టీవ్ గా ఉండని సిద్ధు జొన్నలగడ్డ.. ఈ మధ్యనే ట్విట్టర్ ఎక్స్ లో అకౌంట్ ఓపెన్ చేశారు. రోజుకొక పోస్ట్ పెడుతూ నెట్టింట యాక్టీవ్ గా ఉండే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు సినిమా కోసం తాను ఎంత ఉత్సాహంగా ఎదురు చేస్తున్నారనేది తెలిపారు. మరోవైపు ప్రస్తుతం అతను నటిస్తున్న 'తెలుసు కదా' చిత్రాన్ని కూడా ప్రమోట్ చేసుకుంటున్నారు. అలానే సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న 'బ్యాడాస్' మూవీకి క్యాస్టింగ్ కాల్ ఇస్తూ ఓ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే.

# కల్ట్ క్లాసిక్ మూవీ రీ-రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నాగార్జున

తెలుగు సినిమా చరిత్రను మార్చేసిన 'శివ' చిత్రం మళ్ళీ థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమైంది. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా నవంబర్ 14న విడుదల కానుంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఈ ప్రకటన చేశారు. మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ కల్ట్ క్లాసిక్ మూవీని బిగ్ స్క్రీన్‌పై చూడడానికి ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఉన్నారో చూడాలి.

తెలుగు సినిమా స్థితి గతుల మార్చేసిన సినిమాలలో 'శివ' ఒకటి. ఇప్పటికీ టాలీవుడ్ గురించి మాట్లాడుకోవాల్సి వస్తే.. శివకి ముందు, శివ తర్వాత అని అంటుంటారు. అప్పటి వరకూ ఒక మూస ధోరణిలో వెళ్తున్న సినీ ఇండస్ట్రీకి కొత్త బాటలు వేసిన సినిమా ఇది. మేకింగ్, టేకింగ్, యాక్షన్, సౌండింగ్.. ఇలా ప్రతీ అంశంలో ఈ చిత్రం న్యూ ట్రెండ్ క్రియేట్ చేసింది. 1989లో రిలీజైన ఈ చిత్రం ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. అలాంటి కల్ట్ క్లాసిక్ మూవీ ఇప్పుడు మరోసారి థియేటర్లలో అలరించడానికి రెడీ అయింది.

కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 'శివ' సినిమా తెరకెక్కింది. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో రూపొందిన ఈ చిత్రంలో అమల హీరోయిన్ గా నటించారు. రఘువరన్ విలన్ పాత్ర పోషించారు. బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన ఈ మూవీ.. 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో విడుదల కానుంది. 4 ఫార్మాట్ లోకి మార్చి సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే రీ-రిలీజ్ కు సంబంధించిన టీజర్ ను లాంచ్ చేసిన నాగ్.. తాజాగా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ('శివ' రీ-రిలీజ్.. మరోసారి ట్రెండ్ సెట్ చేస్తున్న నాగార్జున)

దివంగత లెజండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి (సెప్టెంబర్ 20) సందర్భంగా 'శివ' రీరిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. "నా తండ్రి ఏఎన్నార్ బర్త్ డే సందర్భంగా, ఇండియన్ సినిమాని షేక్ చేసిన చిత్రాన్ని మళ్ళీ థియేటర్లను షేక్ చేయడానికి తిరిగి తీసుకొస్తున్నామని ప్రకటిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. అన్నపూర్ణ స్టూడియోస్, రామ్ గోపాల్ వర్మ పాత్ బ్రేకింగ్ మూవీ 'శివ' 4 నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్ రీ-రిలీజ్ కానుంది. బిగ్ స్క్రీన్‌లపై డాల్బీ అట్మాస్ సౌండ్‌తో కల్ట్ క్లాసిక్ మూవీని ఎక్స్ పీరియన్స్ చేయండి" అని నాగార్జున సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్ పంచుకున్నారు.

'శివ' రీరిలీజ్ డేట్ పై డైరెక్టర్ ఆర్జీవీ స్పందిస్తూ.. "హే నాగార్జున.. ఇది పిల్లల సినిమా కాదు కానీ, చిల్డ్రన్స్ డే రోజున తిరిగి వస్తుండటం వల్ల చాలా మంది పిల్లల ముఖాలలో ఆనందం కనిపిస్తుంది" అని ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారు. 'శివ' సినిమాని 4ఫార్మాట్ లోకి ఛేంజ్ చేయడానికి అన్నపూర్ణ స్టూడియోస్ టీమ్ చాలా కష్టపడినట్లు తెలుస్తోంది. పాత రీల్స్ తీసుకొచ్చి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీ సాయంతో వాటిని డిజిటిలైజ్ చేశారు. కొత్త సినిమా మాదిరిగా డాల్బీ అట్మాస్ సౌండ్‌తో ప్రింట్ రెడీ చేశారు. ఒకప్పుడు టాలీవుడ్ లో ట్రెండ్ చేసిన ఈ చిత్రం.. మూడున్నర దశాబ్దాల తర్వాత ఆడియన్స్ కి ఎలాంటి అనుభూతి పంచుతుందో చూడాలి.

# ఆస్కార్ ఎంట్రీ కోసం





98వ అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్స్) కోసం భారతదేశం తరపున 'హోమ్ బౌండ్' అనే హిందీ చిత్రాన్ని అఫీషియల్ ఎంట్రీగా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఇది. ఈసారి బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్స్ కోసం పోటీ పడనుంది. అయితే భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి ఈసారి మొత్తం 24 సినిమాలను ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలించినట్లు తెలుస్తోంది. వాటిల్లో 5 తెలుగు సినిమాలు ఉన్నాయి. అవేంటంటే.. వరల్డ్ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే చలన చిత్ర అవార్డ్సులో 'ఆస్కార్స్'కు ప్రత్యేకమైన స్థానం ఉంది. ప్రతి ఏడాది అమెరికాలోని అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వారు ఈ పురస్కారాలను ప్రదానం చేస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రతిభను గుర్తించి సత్కరించడం, అత్యుత్తమ సినిమాలను గౌరవించడం ఈ అవార్డ్స్ ముఖ్య ఉద్దేశ్యం. 1929 నుంచి ప్రతీ సంవత్సరం అవార్డులు ఇస్తూ వస్తున్నారు. అయితే 98వ ఆస్కార్ అవార్డ్స్ అఫీషియల్ ఎంట్రీ కోసం తెలుగు నుంచి పంపించిన సినిమాల జాబితా బయటకు వచ్చింది.





ఆస్కార్ అవార్డ్స్ లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' విభాగంలో విదేశీ చిత్రాలు పోటీ పడుతుంటాయి. 2026 ఫిబ్రవరిలో ప్రధానం చేసే 98వ అకాడమీ అవార్డ్స్ (ఆస్కార్స్) ఎంట్రీ కోసం ఈసారి భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి మొత్తం 24 సినిమాలు పోటీ పడ్డాయి. ఈ విషయాన్ని సెలక్షన్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎన్. చంద్ర తెలిపారు. అవన్నీ హృదయాలను తాకే సినిమాలేనని చెప్పారు. అయితే ఆస్కార్ ఎంట్రీ కోసం ఈసారి తెలుగు ఇండస్ట్రీ నుంచి 5 సినిమాలను పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



ఆస్కార్ అవార్డ్స్ కోసం 'పుష్ప 2: ది రైజ్', 'కన్నప్ప', 'కుబేర', 'సంక్రాంతికి వస్తున్నాం' 'గాంధీ తాత చెట్టు' చిత్రాలను సెలక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ప్రతీ సంవత్సరం ఇండియన్ సినిమాలోనే బెస్ట్ అనుకున్న చిత్రాలని ఎంట్రీ కోసం పరిశీలిస్తారు. వాటిల్లో అత్యుత్తమం అనుకున్న చిత్రాన్ని భారతదేశం తరపున అఫీషియల్ ఎంట్రీగా పంపిస్తారు. బాక్సాఫీస్ కలెక్షన్స్ గురించి పట్టించుకోకుండా, మంచి కంటెంట్ ఉన్న సినిమాలనే సెలక్ట్ చేస్తుంటారు. కానీ ఇప్పుడు తెలుగు నుంచి కమర్షియల్ సినిమాలను ఎంపిక చేసినట్లు అర్థమవుతోంది. 'గాంధీ తాత చెట్టు' మినహా మిగతా నాలుగు చిత్రాలు ఇదే కేటగిరీకి చెందుతాయి. 98వ అకాడమీ అవార్డ్స్ ఎంట్రీ కోసం 'పుష్ప 2: ది రైజ్', 'కన్నప్ప', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలను ఫిలిం ఫెడరేషన్ కు సెలక్షన్ కి పంపడంపై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. అవి ఆస్కార్స్ అనుకున్నారా, భాస్కర్ అవార్డ్స్ అనుకున్నారా? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆస్కార్ వాల్యూ తీస్తున్నారని సెటైర్లు వేస్తున్నారు. 'హోమ్ బౌండ్', 'ది బెంగాల్ ఫైల్స్', 'కేసరి చాప్టర్ 2' వంటి హిందీ సినిమాలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి. అయితే చివరకు 24 సినిమాలలో 'హోమ్ బౌండ్' చిత్రంవైపే కమిటీ మొగ్గు చూపింది. భారత్ తరపున ఈసారి ఆస్కార్ కోసం అఫీషియల్ ఎంట్రీగా సబ్మిషన్ చేయనున్నారు.

ఆస్కార్ అవార్డ్స్ కోసం 1957 నుంచి ప్రతీ ఏడాది మన దేశం తరపున ఒక సినిమాని ఎంపిక చేసి, అధికారిక ఎంట్రీగా పంపిస్తున్నారు. ఇప్పటి వరకూ 'మదర్ ఇండియా' (1957), 'సలాం బాంబే' (1988), 'లగాన్' (2001). 'లాస్ట్ ఫిల్మ్ షో' (2022) వంటి సినిమాలు మాత్రమే ఆస్కార్స్ లో నామినేషన్స్ సాధించాయి. 2024లో 'లాపతా లేడీస్' చిత్రాన్ని ఇండియా తరపున అఫీషియల్ ఎంట్రీగా పంపించారు కానీ, అవార్డుకు నామినేట్ అవ్వలేదు. ఇప్పుడు 'హోమ్ బౌండ్' అనే హిందీ చిత్రాన్ని అఫీషియల్ ఎంట్రీగా సెలెక్ట్ చేశారు.

# బుకింగ్స్ ఓపెన్.. బాక్సాఫీస్ రచ్చరచ్చే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సెప్టెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. సుజిత్ దర్శకత్వం, డీవీవీ దానయ్య నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రానికి భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయినట్టు నిర్వాహకులు ప్రకటించారు. అభిమానులు ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం ఇప్పటికే ట్రెండ్ అవుతోంది.

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం చుట్టూ అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ సినిమాకు యువ దర్శకుడు సుజిత్ దర్శకత్వం వహిస్తుండగా ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్‌బస్టర్ అందించిన డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్లు, గ్లింప్స్, పోస్టర్లు పవర్‌స్టార్ అభిమానుల్లో భారీ ఆసక్తి రేపాయి. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ చిత్రానికి సంబంధించి తాజాగా అదిరిపోయే న్యూస్ బయటికొచ్చింది. హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఓజీ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ అప్‌డేట్ బయటకు రాగానే పవన్ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లతో వైరల్ చేస్తున్నారు.. సినిమాని తొలిరోజే చూడాలన్న ఉత్సాహంతో చాలామంది టిక్కెట్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటిస్తుండగా ఆయన సరసన కన్మణి అనే పాత్రలో ప్రియాంక మోహన్ నటిస్తోంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు నటిస్తున్నారు. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉండి సినిమాపై మరింత హైప్‌ను పెంచాయి. మన దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఓజీకి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షో టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,